పట్టాలు తప్పిన రైల్వే!

- గత 7 నెలల్లో 19 రైలు ప్రమాదాలు
- ప్రయాణికుల భద్రతపై ఆందోళన
- వరుస ప్రమాదాలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం
- మోదీ సర్కార్‌పై విపక్షాల ఫైర్



న్యూఢిల్లీ, జూలై 31: దేశంలో రైల్వే శాఖ పట్టాలు తప్పుతున్నది. ప్రయాణికుల భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నది. గత 7 నెలల కాలంలో దేశంలో ఏకంగా 19 రైలు ప్రమాద ఘటనలు చోటుచేసుకున్నాయి. ఒక్క జూలైలోనే నాలుగు రైళ్లు పట్టాలు తప్పాయి. వరుసగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నప్పటికీ కేంద్రంలోని మోదీ సర్కారు నిర్లక్ష్య వైఖరిని వీడటం లేదు. ఏటా లక్షల కోట్ల ఆదాయం సమకూరుతున్నా ట్రాక్‌ల నిర్వహణకు నిధులు ఏటికేడు తగ్గిస్తుండటంతో ప్రయాణికుల భద్రత గాలిలో దీపంలా మారింది.

నిధులకు కోత

ట్రాక్‌ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, నిర్వహణ లోపాలు, పాతకాలం నాటి సిగ్నలింగ్ వ్యవస్థలు, వాతావరణంలో మార్పులు తదితర కారణాల వల్ల రైలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బడ్జెట్‌లో మూలధన వ్యయాల్లో ట్రాక్ నిర్వహణ వ్యయం కేటాయింపులు 2022 ఆర్థిక సంవత్సరంలో 14.1 శాతం ఉండగా, 2023 నాటికి ఇది 10.3 శాతానికి , 2024కు 7 శాతానికి తగ్గిపోయింది. 2022లో కాగ్ నివేదిక సైతం ట్రాక్ నిర్వహణకు ప్రతిఏడాది బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గిపోవడాన్ని, కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు పెట్టకపోవడాన్ని తప్పుబట్టింది. ఇది రైల్వే ప్రయాణికులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఇక 2022-23లో రైల్వే ఆదాయం రూ.1.2 లక్షల కోట్లు కాగా, అందులో ట్రాక్ పునరుద్ధరణ ఖర్చులు 13.5 శాతం ఉంది. 2024 ఆర్థిక సంవత్సరంలో రైల్వే ఆదాయం 1.5 లక్షల కోట్లకు పెరిగినా ట్రాక్ పునరుద్ధరణ ఖర్చును మాత్రం 11 శాతానికి తగ్గించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇది మరింత దిగజారింది. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 1.8 లక్షల కోట్ల ఆదాయం అంచనా వేస్తుండగా, ట్రాక్ ఖర్చులను 9.7 శాతానికే పరిమితం చేశారు.

దేశీయ సాంకేతికతో బుల్లెట్ ట్రైన్‌లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

దేశంలో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతోనే బుల్లెట్ రైళ్లను అభివృద్ధి చేసే పనిలో ప్రభుత్వం ఉన్నట్టు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ప్రస్తుతం అహ్మదాబాద్-ముంబై మధ్య చేపట్టిన బుల్లెట్ రైలు ప్రాజెక్టు సాంకేతికంగా క్లిష్టమైనదని, దానిని జపాన్ సాయంతో చేపట్టినట్టు చెప్పారు. భారత్ పరిస్థితులకు అనుగుణంగా అత్యంత పటిష్ఠ భద్రతా ప్రమాణాలతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు. అయితే ఆత్మనిర్భర్ పథకం కింద పూర్తి దేశీయ పరిజ్ఞానంతో బుల్లెట్ ట్రైన్‌లను తయారు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు చెప్పారు.

బుల్లెట్ రైలు కబుర్లు మాని.. భద్రతపై దృష్టిపెట్టండి: తృణమూల్

కోల్‌కతా: దేశంలో బుల్లెట్ రైళ్లపై కాదు.. జరుగుతున్న రైలు ప్రమాదాలపై దృష్టి సారించాలని, ఇటీవల జరిగిన ప్రమాదాలకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బాధ్యత వహించాలని తృణమూల్ కాంగ్రెస్ బుధవారం డిమాండ్ చేసింది. టీఎంసీ సీనియర్ నేత కునాల్ ఘోష్ మాట్లాడుతూ రైలు ప్రయాణమంటేనే ప్రయాణికులకు పీడకలగా మారిందని వ్యాఖ్యానించారు. రైల్వేలో మౌలిక సదుపాయాలు పూర్తిగా లోపించాయని, మమతా బెనర్జీ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన సాంకేతికత అమలులో కూడా కేంద్రం వైఫల్యం చెందిందన్నారు. కొత్త రైళ్ల మోజుతో ఇప్పుడున్న వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు.

2027 నాటికి

విద్యుత్తు కోతల మోత

- పునరుత్పాదక ఇంధన వనరులను పెద్దగా వినియోగించుకోక పోవడమే ప్రధాన కారణం
- తాజా అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 31: భారత్‌లో విద్యుత్తు వినిమయ అవసరాలు నానాటికీ పెరుగుతున్నాయి. దీంతో 2023లో మన దేశ విద్యుత్తు డిమాండ్ 7% పెరిగింది. ఇది ప్రపంచ సగటు (2.2%) కంటే చాలా ఎక్కువ. ఈ నేపథ్యంలో 2027 నాటికి భారత్‌లో సాయంత్రం వేళల్లో విద్యుత్తు కోతలు మరింత పెరగడం ఖాయమని ఓ అధ్యయనం వెల్లడించింది. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా తగినంత విద్యుత్తును ఉత్పత్తి చేసుకోకపోవడమే ఇందుకు కారణమని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా (బర్కిలీ) ఆధ్వర్యంలోని ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్ తన అధ్యయన నివేదికలో స్పష్టం చేసింది. 2027 నాటికి భారత్‌లో ఉన్న అన్ని కోల్ ప్లాంట్లు, థర్మల్ విద్యుత్తు వ్యవస్థలు పూర్తిస్థాయిలో పనిచేసినప్పటికీ ఈ పరిస్థితి తప్పదని పేర్కొన్నది. ప్రస్తుతం మన దేశం 446 గిగావాట్ల స్థాపిత విద్యుత్తు సామర్థ్యాన్ని కలిగి ఉన్నది. దీనిలో బొగ్గు ద్వారా 211 గిగావాట్లు, పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా 195 గిగావాట్ల విద్యుత్తు వస్తుండగా.. మిగిలినదంతా గ్యాస్, అణుశక్తి ద్వారా ఉత్పత్తి అవుతున్నది. కానీ, ఇంత సామర్థ్యం అన్ని సమయాల్లో అందుబాటులో ఉండదు. దీంతో పగలంతా ఉండే హీట్‌వేవ్ ప్రభావం రాత్రి కూడా కొనసాగితే ఏసీల వినియోగం వల్ల విద్యుత్తు డిమాండ్ మరింత అధికమవుతుంది. ఈ సమస్యను పరిష్కరించుకోవాలంటే భారత్ మరిన్ని సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడంతోపాటు వాటి ద్వారా ఉత్పత్తయ్యే సౌరవిద్యుత్తును బ్యాటరీల్లో నిల్వచేసుకోగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని పరిశోధకులు స్పష్టం చేశారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

2040 నాటికి 5% విశాఖ మునక!

న్యూఢిల్లీ, జూలై 31: వాతావరణ మార్పులతో 2040 నాటికి భారత్‌లోని 15 తీర ప్రాంత నగరాలు ముంపు ముంగిట ఉంటాయని తాజా అధ్యయనం ఒకటి హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతల కారణంగా సముద్రమట్టాలు పెరిగి విశాఖపట్టణంలో 5 శాతం భూమి నీట మునిగే ప్రమాద ముందని బెంగళూరుకు చెందిన మేథో సంస్థ తాజాగా ఓ నివేదికను విడుదల చేసింది. 'సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ' నివేదిక ప్రకారం, 2040 నాటికి ముంబై, పనాజీ, చెన్నై నగరాల్లో 10 శాతం భూమి, విశాఖపట్టణం, కొచ్చి, మంగళూరు, ఉడిపి, పూరీ నగరాల్లోని 5 శాతం భూమి నీట మునిగే అవకాశముంది. 1987 నుంచి 2021నాటికి విశాఖ తీరంలో సముద్ర మట్టం 4.440 సెంటీమీటర్ల ఎత్తు పెరగగా, అత్యధికంగా ముంబైలో 4.440 సెంటీమీటర్లు, హల్దియాలో 2.726 సెంటీమీటర్లు, కొచ్చిలో 2.213 సెంటీమీటర్లు చొప్పున సముద్ర మట్టాలు పెరిగాయని అధ్యయనం వివరించింది.

యూపీలో రెచ్చిపోయిన అల్లరిమూక

బైక్‌పై వెళ్తున్న మహిళకు వేధింపులు • నీళ్లు చల్లి, కిందపడేసి వెకిలిచేష్టలు

బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో పోకిరీల ఆగడాలకు అంతులేకుండా పోతున్నది. రాజధాని లక్నోలో బైక్‌పై వెళ్తున్న ఓ మహిళపై అల్లరిమూక వేధింపులకు తెగబడింది. తాజ్ హోటల్ బ్రిడ్జిపై ప్రవహిస్తున్న వర్షపునీటిలోంచి ఒక వ్యక్తితో కలిసి బైక్‌పై వెనుక కూర్చొని సదరు మహిళ ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అప్పటికే నీళ్లలో దిగి వెకిలి చేష్టలు చేస్తున్న దాదాపు 15 మంది యువకులు.. మహిళపై వర్షపు నీళ్లు చల్లుతూ వేధించారు. వాహనంపై నుంచి ఆమెను నీటిలో పడేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. - లక్నో

ఢిల్లీలో మళ్లీ నీట మునిగిన కోచింగ్ సెంటర్లు

వరద నీటిలోనే విద్యార్థుల నిరసనలు

ఢిల్లీలోని సివిల్స్ శిక్షణకు కేంద్రంగా మారిన రాజిందర్ నగర్‌లోని కోచింగ్ సెంటర్లు మళ్లీ నీట మునిగాయి. రావూస్ కోచింగ్ సెంటర్ వద్ద నిరసన చేపట్టిన విద్యార్థులు బుధవారం భారీ వర్షంలోనూ ఆందోళన కొనసాగించారు. కోచింగ్ సెంటర్ల నియంత్రణపై ఢిల్లీ ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకురాబోతున్నట్టు మంత్రి అతిశీ వెల్లడించారు. కాగా, ఢిల్లీ నగర పాలక సంస్థ అధికారులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల్లో ఎవరైనా జైలుకు వెళ్లారా? అని ప్రశ్నించింది. పట్టణ ప్రణాళిక సక్రమంగా లేకపోవడంపై సమాధానం చెప్పాలని ఎంసీడీ డైరెక్టర్‌కు సమన్లు జారీ చేసింది. - న్యూఢిల్లీ

వాణిజ్య

కీలక రంగాలు కుదేలు

20 నెలల కనిష్ఠానికి మౌలిక రంగ వృద్ధిరేటు

జూన్‌లో 4 శాతానికి పరిమితం



న్యూఢిల్లీ, జూలై 31: కీలక రంగాల్లో వృద్ధిరేటు పడిపోయింది. జూన్‌లో 8 ప్రధాన మౌలిక రంగాల్లో ఉత్పాదకత 20 నెలల కనిష్ఠాన్ని తాకుతూ 4 శాతంగానే నమోదైంది. 2022 అక్టోబర్‌లో 0.7 శాతంగానే ఉన్నది. మళ్లీ ఇప్పుడే ఆ స్థాయిలో క్షీణత చోటుచేసుకున్నట్టు బుధవారం విడుదలైన అధికారిక గణాంకాల్లో తేలింది. కాగా, అంతకుముందు నెల మేలో 6.4 శాతంగా ఉన్న వృద్ధిరేటు.. నిరుడు జూన్‌లో 8.4 శాతంగా ఉందని అధికారిక వర్గాలు చెప్తున్నాయి.

ఇదీ సంగతి..

ఈసారి వృద్ధిరేటు ఏడాదిన్నరకుపైగా కనిష్ఠస్థాయిని తాకడం వెనుక మందగించిన ముడి చమురు, రిఫైనరీ ఉత్పాదకతే కారణమని స్పష్టమవుతున్నది. ఈ రెండు రంగాల్లో వరుసగా మైనస్ 2.6 శాతం, మైనస్ 1.5 శాతం ఉత్పాదకత నమోదైంది. కాగా, బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు రంగాలనే కీలక మౌలిక రంగాలుగా పరిగణిస్తారు. దీంతో ఈ రంగాల తీరుతెన్నులు.. దేశ జీడీపీని ప్రతిబింబిస్తాయి. అలాంటి రంగాల్లో ఇంతటి నిరాశాజనక వృద్ధిరేటు నమోదవడం మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్న దిప్పుడు. దేశ పారిశ్రామిక ప్రగతికి కొలమానంగా భావించే పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లోనూ ఈ 8 రంగాల వాటా 40.27 శాతంగా ఉన్నది.

మిగతా రంగాల్లో..

ముడి చమురు, చమురుశుద్ధి రంగాలతోపాటు సహజ వాయువు, ఎరువులు, ఉక్కు, సిమెంట్ రంగాల్లోనూ ఉత్పాదకత జూన్‌లో తగ్గుముఖం పట్టింది. గతంతో పోల్చితే ఈ రంగాల్లో వృద్ధిరేటు వరుసగా 3.3 శాతం, 2.4 శాతం, 2.7 శాతం, 1.9 శాతానికి దిగజారింది. అయితే నిరుడు జూన్ కంటే ఈ జూన్‌లో బొగ్గు ఉత్పాదకత 14.8 శాతానికి, విద్యుదుత్పత్తి 7.7 శాతానికి పెరిగినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మొత్తానికి 8 రంగాల్లో 6 రంగాల పనితీరు నిరాశపర్చింది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్)గాను ఈ కీలక రంగాల ఉత్పాదకత రేటు 5.7 శాతంగా ఉన్నది. నిరుడు ఇదే వ్యవధిలో 6 శాతంగా నమోదైంది. మరోవైపు తాజా గణాంకాల ప్రభావం.. రాబోయే ఐఐపీ లెక్కలపైనా ఉంటుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

7 కోట్లు దాటిన ఐటీ రిటర్నులు

న్యూఢిల్లీ, జూలై 31: ఆదాయ పన్ను రిటర్నులు దాఖలు చేసేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను ఐటీ రిటర్నులు దాఖలు చేసేవారి సంఖ్య 7 కోట్లు దాటిందని ఆదాయ పన్ను మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. బుధవారం చివరి రోజు కావడంతో 50 లక్షలకుపైగా ఐటీ రిటర్నులు దాఖలయ్యాయి. క్రితం ఏడాది దాఖలు చేసిన 6.77 కోట్ల కంటే 64.33 లక్షలు అధికం. గడువు ముగియనున్న నేపథ్యంలో ఈ-ఫైలింగ్ పోర్టల్‌పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్న అంచనాతో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ఐటీ శాఖ పలు కీలక చర్యలు తీసుకున్నది. ముఖ్యంగా 24 గంటలపాటు హెల్ప్‌డెస్క్, కాల్స్, లైవ్‌చాట్స్, వెబ్‌ఎక్స్ సెషన్, ట్విట్టర్/ఎక్స్ ద్వారా వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించింది.

ఇన్ఫోసిస్ 32 వేల కోట్ల జీఎస్టీ ఎగవేత!

షోకాజ్ నోటీసు జారీ చేసిన కౌన్సిల్

న్యూఢిల్లీ, జూలై 31: దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ భారీ స్థాయిలో జీఎస్టీని ఎగవేతకు పాల్పడినట్లు తెలుస్తున్నది. రూ.32,403 కోట్ల జీఎస్టీ ఎగవేతకు సంబంధించి ముందస్తు షో-కాజ్ నోటీసు జారీ అయినట్లు సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. జూలై 2017 నుంచి మార్చి 2022 వరకు రూ.32 వేల కోట్ల జీఎస్టీ చెల్లింపులు జరుపలేదని కర్ణాటక స్టేట్ జీఎస్టీ ఆథార్టీ ఈ నోటీసును జారీ చేసినట్లు సంస్థ వెల్లడించింది. కంపెనీకి సంబంధించి విదేశీ కార్యాలయాలు పెట్టే ఖర్చులపై జీఎస్టీ చెల్లించలేకపోవడంతో డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ ఈ ముందస్తు షోకాజ్ నోటీసును జారీ చేశారు. ఈ షోకాజ్ నోటీసుపై సంస్థ వివరణ ఇవ్వనున్నట్లు పేర్కొంది. నిబంధనల ప్రకారం అటువంటి ఖర్చులపై జీఎస్టీ వర్తించదని కంపెనీ విశ్వసిస్తున్నది. ఇటీవల ప్రత్యక్ష పన్నుల బోర్డు జారీ చేసిన నిబంధనల ప్రకారం దేశీయ సంస్థలు విదేశీ శాఖలు అందించే సేవలు జీఎస్టీ పరిధిలోకి రావని ఇన్ఫోసిస్ తెలిపింది.

బీవోబీ లాభం 4,458 కోట్లు

న్యూఢిల్లీ, జూలై 31: ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను స్టాండలోన్ ప్రతిపాదికన రూ.4,458 కోట్ల నికర లాభాన్ని గడించింది. మొండి బకాయిలు తగ్గుముఖం పట్టడం వల్లనే అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.4,070 కోట్ల లాభం కంటే 10 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. ఏడాది క్రితం రూ.29,878 కోట్లుగా ఉన్న బ్యాంక్ ఆదాయం గత త్రైమాసికానికిగాను రూ.32,116 కోట్లకు ఎగబాకినట్లు బ్యాంక్ సీఈవో, ఎండీ డీ చంద్ తెలిపారు. దీంట్లో వడ్డీల రూపంలో రూ.29,629 కోట్ల ఆదాయం సమకూరింది.

- కన్సాలిడేటెడ్ నికర లాభం 6.19 శాతం ఎగబాకి రూ. 4,727.81 కోట్లకు చేరుకున్నది.
- కోర్ నికర వడ్డీ ఆదాయం 5.5 శాతం వృద్ధిని నమోదు చేసుకోగా, నికర వడ్డీ మార్జిన్ 0.09 శాతం పెరిగి 3.18 శాతానికి చేరుకున్నది.
- మౌలిక, రెన్యూవబుల్, డాటా సెంటర్ల విభాగాల నుంచి రుణాలకు అధిక డిమాండ్ ఉందని పేర్కొంది.
- కొత్తగా రూ.3,018 కోట్ల రుణాలు మొండి బకాయిల జాబితాలోకి చేరాయి.
- మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ కేటాయింపులు ఏడాది ప్రాతిపదికన 25 శాతం తగ్గి రూ.1,011కోట్లకు చేరుకున్నాయి.
- బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 3.51 శాతం నుంచి 2.88 శాతానికి దిగిరాగా, నికర ఎన్‌పీఏ కూడా 0.78 శాతం నుంచి 0.69 శాతానికి దిగొచ్చాయి.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర నోటీస్ నెం. 36 to 44_DRM_W_HYB, తేది: 30.07.2024 PUB/0739

దిగువ తెలిపిన పనుల కొరకు డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 23.08.2024న 15.00గం.ల వరకు ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నెం.: 36_DRM_W_HYB, **పని పేరు:** 1) HYB: SC-DHNE: ప్రస్తుతమున్న Br.No. 85A (LC No.18కు బదులు RUB) వద్ద RCC వాల్/LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. 2) HYB: SC-DHNE: ప్రస్తుతమున్న RUB No.127A (LC No.26కు బదులు RUB) వద్ద RCC వాల్/LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. 3) HYB: SC-DHNE: ప్రస్తుతమున్న Br.No. 252A (LC No.62కు బదులు RUB) వద్ద RCC వాల్/ LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. 4) HYB: SC-DHNE: ప్రస్తుతమున్న Br.No. 260A (LC No.63కు బదులు RUB) వద్ద RCC వాల్/ LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. **సుమారు విలువ:** రూ.84838640, **బయానా:** రూ.574200.

టెండర్ నెం.: 37_DRM_W_HYB, **పని పేరు:** 1) HYB: SC-DHNE: ప్రస్తుతమున్న RUB No.201A (LC No.49కు బదులు RUB) వద్ద RCC వాల్/LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. 2) HYB: SC-DHNE: ప్రస్తుతమున్న Br.No. 435/B2 (LC No.119కు బదులు RUB) వద్ద RCC వాల్/LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. 3) HYB: SC-DHNE: ప్రస్తుతమున్న Br.No. 500/A (LC No.157కు బదులు RUB) వద్ద RCC వాల్/LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. **సుమారు విలువ:** రూ.63719148, **బయానా:** రూ.468600

టెండర్ నెం.: 38_DRM_W_HYB, **పని పేరు:** 1) HYB: SC-MUE: ప్రస్తుతమున్న Br.No. 482/ 1A (LC No.192Aకు బదులు RUB) వద్ద RCC వాల్/LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. 2) HYB: SC-MUE: ప్రస్తుతమున్న Br.No. 483/C (LC No.194కు బదులు RUB) వద్ద RCC వాల్/LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. 3) HYB: SC-MUE: ప్రస్తుతమున్న Br.No. 19/A (LC No.6/ JBకు బదులు RUB) వద్ద RCC వాల్/LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. 4) HYB: SC-DHNE: ప్రస్తుతమున్న Br.No. 695/A (LC No. 242కు బదులు RUB) వద్ద RCC వాల్/ LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. **సుమారు విలువ:** రూ.90197390, **బయానా:** రూ.601000.

టెండర్ నెం.: 39_DRM_W_HYB, **పని పేరు:** 1) HYB: SC-MUE: ప్రస్తుతమున్న RUB No. 382/1A (LC No.163కు బదులు RUB) వద్ద RCC వాల్/LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. 2) HYB: SC-MUE: ప్రస్తుతమున్న Br.No.422/A (LC No. 177కు బదులు RUB) వద్ద RCC వాల్/ LHS మరియు అప్రోచ్‌ల వద్ద కవర్ ఓవర్ అప్రోచెస్ మరియు హంప్స్ వంటి అనుబంధ నిర్మాణ పని కొరకు ప్రతిపాదన. **సుమారు విలువ:** రూ.45126180, **బయానా:** రూ.375600.

టెండర్ నెం.: 40_DRM_W_HYB, **పని పేరు:** HYB DIV: SC-DHNE సెక్షన్: MBNR-MQN స్టేషన్ల మధ్య RUB ఏర్పాటుచేయుట ద్వారా కి.మీ.122/200-300 వద్ద కాపలాగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం.65 తొలగించుట. **సుమారు విలువ:** రూ.52259080, **బయానా:** రూ.411300.

టెండర్ నెం.: 41_DRM_W_HYB, **పని పేరు:** HYB డివిజన్: SC-DHNE సెక్షన్‌పై (ఎయిర్ పుషింగ్ పద్ధతి) RUB ఏర్పాటుచేయుట ద్వారా కాపలాగల LC No.66 తొలగించుట. **సుమారు విలువ:** రూ.51533283, **బయానా:** రూ.407700

టెండర్ నెం.: 42_DRM_W_HYB, **పని పేరు:** HYB DIV: SC-DHNE సెక్షన్: MBNR-MQN స్టేషన్ల మధ్య RUB ఏర్పాటుచేయుట ద్వారా కి.మీ.126/500-600 వద్ద కాపలాగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం.68 తొలగించుట. **సుమారు విలువ:** రూ.54080939, **బయానా:** రూ.420400.

టెండర్ నెం.: 43_DRM_W_HYB, **పని పేరు:** HYB DIV: SC-DHNE సెక్షన్: KRNT-DUU స్టేషన్ల మధ్య RUB ఏర్పాటుచేయుట ద్వారా కి.మీ.253/100-200 వద్ద కాపలాగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం.138 తొలగించుట. **సుమారు విలువ:** రూ.51256213, **బయానా:** రూ.406300

టెండర్ నెం.: 44_DRM_W_HYB, **పని పేరు:** HYB DIV: SC-DHNE సెక్షన్: DUU-VDI స్టేషన్ల మధ్య RUB ఏర్పాటుచేయుట ద్వారా కి.మీ.258/600-700 వద్ద కాపలాగల లెవల్ క్రాసింగ్ గేట్ నెం.141 తొలగించుట. **సుమారు విలువ:** రూ.53732417, **బయానా:** రూ.418700

తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించండి.

డివిజనల్ రైల్వే మేనేజర్ వర్క్స్, హైదరాబాద్

ఇ-టెండర్ నోటీస్ నెం. C-SG-PT-TCAS-01, తేది: 30.07.2024 PUB/0740

దిగువ తెలిపిన పనుల కొరకు Dy.CSTE/Projects/Tele/SC వారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర నెం. మరియు తేది: C-SG-PT-TCAS-01, తేది: 30.07.2024. **పని పేరు:** దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్ డివిజన్‌లో నల్గార్ గుంతకల్ - ఎర్రగుంట - రేణిగుంట సెక్షన్‌లో కవచ్ ఏర్పాటుచేయుట. **అంచనా ప్రాజెక్ట్ వ్యయం:** రూ. 90,55,89,306.58/- **బిడ్ సెక్యూరిటీ:** రూ.45,28,000.00/-, **పని పూర్తి చేయు కాలం:** 540 రోజులు, **బిడ్ ముగింపు తేది (బిడ్ గడువు తేది:** 18.09.2024 న 15.00 గం. **బిడ్ తెరచు తేది:** 26.09.2024న 15.00 గం. **ఆఫర్ చెల్లుబాటు:** బిడ్ ముగింపు తేదీనుండి 180 రోజులు, **టెండర్ బుక్లెట్ ధర:** రూ.0/-.

బిడ్డింగ్ మొత్తం భారతీయ రైల్వే ఇటెండరింగ్ పోర్టల్ www.ireps.gov.inలో ఉంటుంది. ఈ టెండర్‌కు మ్యానువల్ ఆఫర్లు అనుమతించబడవు. తదుపరి వివరాలను www.ireps.gov.inలో చూడవచ్చును.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/ప్రాజెక్ట్స్/టెలి/ సికింద్రాబాద్

టెండర నోటీస్ నెం.CEE-P-SC-2X25-GY-DMM-24-25-03 తేది: 30.07.2024 PUB/0741

దిగువ తెలిపిన పనుల కొరకు చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున (ఆన్‌లైన్) ఇటెండర్ కోరుచున్నారు.

క్ర.సం.01, టెండర్ నెం. CEE-P-SC-2X25-GY-DMM-24-25-03, **పని వివరణ:** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ డివిజన్ యొక్క గుత్తి-ధర్మవరం సెక్షన్‌లో 160 KMPHకు స్పీడ్ పొటెన్షల్ పెంచుటకు ప్రస్తుతమున్న 25KV OHEలో OHE మోడిఫికేషన్ పని కొరకు డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట. **సుమారు విలువ:** రూ.68,98,48,107.44, **బయానా ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చెల్లించాలి:** రూ. 95,99,300/-, **టెండర్ ఫారం ధర:** లేదు, **పూర్తి చేయుకాలం:** 15 నెలలు (పదిహేను నెలలు), **టెండర్ తెరచు ప్రదేశం:** సికింద్రాబాద్.

ఇ టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్ ముగింపు: సమయం: 15.00 గం, తేది: 09.09.2024

ఇ టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్ తెరుచు: సమయం: 15.30 గం, తేది: 09.09.2024

తదుపరి టెండర్ నిబంధనలు/ వివరాలు మరియు టెండర్ల దాఖలుకు మా వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించండి

టెండర్ డాక్యుమెంట్‌కు ఏదేని మార్పు/ సవరణ/ అనుబంధం ఉన్నచో పై వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడును.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్

ఇ టెండర్ నోటీస్ నెం.15-2024 తేది: 29.07.2024 PUB